W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
1-7-2025





## విలేకరులు బాధ్యతగా ఉండాలి

మహా విలేకరుల సమావేశంలో ఏఎన్ఎన్ ఛానల్ సీఈవో కంది రామచంద్రారెడ్డి

10



## కుల గణన కేంద్రానికి రాహుల్ బాటే!

- ఖమ్మం ఆడబిడ్డను జిల్లాలోనే చూసుకుంటా!
- కవితా పర్యటనల వెనుక డబ్బు ఎక్కడి నుండి వచ్చాయి
- మావోయిస్టులతో చర్చలు ఎందుకు లేవు
- బీఆర్ఎస్ విమర్శలు ప్రజాపాలనను భరించలేకే!
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ రేణుకా చౌదరి

09

ఖమ్మం జిల్లా రాజకీయ వేడి మరింత పెరిగింది. రాష్ట్ర రాజకీయం నుంచి జాతీయ రాజకీయం వరకు పలు కీలక అంశాలపై రాష్ట్ర రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆమె ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై, బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.



04

## అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపనలు

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, అశ్వారావుపేట శాసనస భ్యులు జారె ఆదినారాయణ సోమవారం ములకలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రెండు కోట్ల 68 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.



# రక్త దోపిడీ

## ఖమ్మం బ్లడ్ బ్యాంకుల్లో విస్తుపోయే నిజాలు

- 2000 బ్యాగుల ప్లాస్మా నిల్వ... ప్రజలకు మాత్రం నో!
- బ్లడ్ బ్యాంక్ పేరుతో ప్రాణాల వ్యాపారం!
- ప్లేట్లెట్స్ కోసం ప్రాణం పోతుంటే... బ్యాంకుల్లో డబ్బు కోసం నిల్వ!
- రక్త దానం కాదు... రక్త దోపిడీ ఇది!
- బ్లడ్ బ్యాంకులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీ

09



మహా ఖమ్మం

మనిషికి అత్యవసర సమయాల్లో ప్రాణాన్ని నిలబెట్టే పవిత్రమైన కార్యంగా భావించబడే రక్తదానం ఇప్పుడు కొందరి చేతిలో అతి హేయంగా వ్యాపారంగా మారిపోయింది. “రక్తం ఒకరి ప్రాణాన్ని కాపాడే గొప్ప ఆయుధం” అనే భావనను తుంచి పారేస్తూ... ఖమ్మం జిల్లాలోని కొంతమంది రక్త వ్యాపారులు బ్లడ్ బ్యాంకుల పేరుతో ప్రజల ప్రాణాలను విలువలేని వస్తువులుగా మార్చేస్తున్నారు. డబ్బు రాకుంటే ప్లేట్లెట్స్ ఇవ్వమంటారా? అత్యవసర సమయంలో రక్తం కావాలంటే ‘నివేదికలు ఇవ్వండి, డోనర్లను పంపండి’ అంటూ సమాధానం చెబుతున్నారని ప్రజల వాపోసం. నెహ్రూనగర్‌లో విదురా వాలంటరీ బ్లడ్ బ్యాంక్‌లో వెలుగుచూసిన ఘటన ఈ కల్లోలానికి తార్కాణం.

మహా పత్రిక
ANN తెలుగు

# పదవి విరమణ కీలకమైన ఘట్టం

## నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు ధన్యవాదాలు: కలెక్టర్ అనుదీప్





**ఖమ్మం, మహా:** ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న 22 మంది ఉద్యోగుల కోసం సోమవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ కోరారు. 30 నుండి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అన్నారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పొందుతున్న చింతకాని తహసిల్దార్ కే. అనంత రాజు మాట్లాడుతూ చైన్ మెన్ గా విధులలో చేరడం జరిగిందని, అంచెలంచెలుగా పదోన్నతి లభించి, తహసీల్దార్ గా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో నవ్వుతూ కూర్చోబెట్టి మాట్లాడితే వారి సగం సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. పదవి విరమణ అందుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ లోని డిప్యూటీ తహసిల్దార్ సి. హెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వర పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతుల సంక్షేమం కోసం పకడ్బందీగా పని చేశామని అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఇతర ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యతగా భావించి, ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కావాలని అన్నారు. ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరించాలని, జిల్లా అధికారులు తమ పరిధిలోనీ సమస్య పరిష్కారం వెంటనే చేయాలని, సమస్య పరిష్కరించలేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ, దరఖాస్తుదారునికి తెలపాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో మానవీయకోణంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అధికారులు పకడ్బందీగా పాటించాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు వారి వారి శాఖ పరిధిలో సమీక్ష చేయాలని, పరిష్కారం నాణ్యతతో చేపట్టాలని, దరఖాస్తుల పరిష్కారం నాణ్యతపై, అదనపు కలెక్టర్ 5 శాతం ప్రజావాణి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తారని అన్నారు.

## 200 పడకల ఆసుపత్రిలో వైద్యులు కొరత



**మహా భద్రాచలం:** భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలపై ఐద్వా బృందం సోమవారం సర్వే చేయగా అనేక విషయాలు వెలుగు చూసాయని ఆమె పేర్కొన్నారు. 23 మంది వైద్యులు 40 మంది నర్సింగ్ స్టాఫ్ అవసరం ఉందని సర్వే బృందం దృష్టికి వచ్చినట్లు తెలిపారు. 200 పడకల ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్స్ కేవలం 40 మంది ఉన్నారని మరో 40 మంది అవసరం ఉందని తక్షణమే శానిటేషన్ వర్కర్స్ ని నియమించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రోగులకు కావలసిన మెడిసిన్స్ అందుబాటులో లేవని ప్రధానంగా షుగర్ పేషెంట్స్ కు ఇన్సులిన్, థైరాయిడ్ పేషెంట్లకు మెడిసిన్స్ కొరత తీవ్రంగా ఉందని వెంటనే వాటిని తెప్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఆసుపత్రి లో సమస్యలపై సూపరిండెండెంట్ డాక్టర్ రామకృష్ణ దృష్టికి తీసుకుని వెళ్లగా వైద్యులు కొరత ఉందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి ఐద్వార్ జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి పట్టణ ఆఫీస్ బ్యారేర్స్ సుబ్బలక్ష్మి,సక్కుబాయి,నాగలక్ష్మి రాధా,తదితరులు పాల్గొన్నారు..




## జిఓ నెంబర్ 49 రద్దు చేయాలని నిరసన

**మహా భద్రాచలం:** జి ఓ నెంబర్ 49 రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 49 కాపీలను తగలపెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మే 30న తాడోబా అందేరి కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్లో కొమరం భీం జిల్లాలోని కాగజ్నగర్- ఆసిఫాబాద్ పరిధిలో 334 గ్రామాలను కలుపుతూ తీసుకొచ్చిన జి.ఓ.నెం.49 కొమరం భీం కన్జర్వేషన్ రిజర్వ్ ప్రాజెక్ట్ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతం భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉంది. ఆసిఫాబాద్ జిల్లా లో గ్రామ సభ, పెసా లాంటి గిరిజన చట్టాలను అమలు పర్చకుండా ఈ గ్రామాల్లో ఎలాంటి సభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయాలు తీసుకోకుండా జి ఓ తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. పులుల సంరక్షణ, అడవుల సంరక్షణ పేరుతో అడవిని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి ఆదివాసీలను అడవులకు దూరం చేస్తే ఊరుకునేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు,ఇప్పటికే ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, త్రీ ఫేజ్ కరెంట్, ఇతర సదుపాయాలు అన్ని ఫారెస్ట్ అధికారులు ఆపేసారని, జి.ఓ.నెం. 49 ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ఉన్నందున జి.ఓ. 49ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, టి ఏ వి ఎస్ భద్రాచలం పట్టణ కార్యదర్శి సున్నం ప్రవీణ్, అపకా రంగయ్య, కుంజా విజయ, సోయం గంగరాజు, గణేష్, తుర్రం సుబ్బారావు, సీతమ్మ, వీరమ్మ, వీరభద్రం, నవీన్, వెంకట్,పాయం చందారావు, కొరస మారయ్య పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాద్రిలో న్యాయవాదులు నిరసన



**మహా భద్రాచలం:** కోల్ కతా లో న్యాయవాద విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారాన్ని ఖండిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన తెలిపారు. దేశంలో ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం అని, నిందితులను కఠినంగా శిక్షించి భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసల శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, సీనియర్ న్యాయవాదులు పలివెల నరసింహారావు, శ్రీమన్నారాయణ, అంబేద్కర్,అవులూరి సత్యనారాయణ, పడిసి శ్రీనివాసరావు, సంకా నర్మద, పామరాజు తిరుమలరావు, యు.గౌతమ్, వలవల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పీయంఆర్ ట్రస్టు నుంచి పలకలు, ట్యాబ్లు పంపిణీ



**నేలకొండపల్లి, జూన్ 30 మహా:** పీయంఆర్ ట్రస్టు నుంచి మండల విద్యా వనరుల కేంద్రంలో పని చేస్తున్న సీఆర్పీ, సిబ్బంది లకు సోమవారం ట్యాబ్లను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య ల చేతుల మీదుగా ఏడుగురు కు ట్యాబ్లను అందించారు. అదే విధంగా మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు, సీఆర్పీ లు, సిబ్బంది, పీయంఆర్ ట్రస్టు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల ప్రక్రియ సత్వరమే పూర్తి చేస్తున్నాం



**తల్లాడ, మహా:** తల్లాడ మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను సత్వరమే పూర్తి చేస్తున్నామని తల్లాడ తహశీల్దార్ సురేష్ కుమార్ సూచించారు. సోమవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తల్లాడ మీసేవ కేంద్రాల నుంచి 1398 అప్లికేషన్స్ వచ్చాయని , వాటిలో 906 రేషన్ కార్డులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. మిగిలిన 493 రేషన్ కార్డుల్లో 300 వరకు ఆన్లైన్ చేస్తున్నామని, మరో 193 పెండింగ్ లో ఉన్నాయన్నారు. జూన్ రెండో తేదీ నుండి 20వ తేదీ వరకు భూభారతి సభలు ఉండటం వల్ల కొంత ఆలస్యం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆర్ ఐ, సర్వేయర్, ఇతర అధికారులు డిప్యూటేషన్ లో ఉండటం వల్ల కొంచెం జాప్యం జరిగిందన్నారు. మిగతావి కూడా సకాలంలోనే పూర్తి చేస్తామన్నారు. కార్డులు రానివారు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం తనను నేరుగా కలవచ్చునని ఈ సందర్భంగా తహశీసిల్దార్ సురేష్ తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా నాగరాజు ఎన్నిక..



**తల్లాడ, జూన్, 30( మహా):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థగ్రత నూతన నిర్మాణం 31 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరుతూ తల్లాడ మండలం నారాయణపురం గ్రామ మాదిగల తో ఎమ్మార్పీఎస్ తల్లాడ మండల అధ్యక్షులు ఎక్కిరాల నాగేశ్వరరావు మాదిగ సమావేశం నిర్వహించారు. నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మ నిర్మాణంకే స్థలం పరిశీలించి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తడికమల్ల నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షుడు కాంపల్లి తంబి, అధికార ప్రతినిధి కోటా వంశీ, ప్రధాన కార్యదర్శి కోటా లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి సంగిపు నాగరాజు, కార్యవర్గ సభ్యులు సంఘసాని కార్తీక్,చలిగంజి ఎలమంద, చేన్నూరి వెంకటేశ్వర్లు, సంఘసాని సామ్యేల్ ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. జులై ఏడున జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రామికుల దోచుకుంటున్న ప్రభుత్వాలు

## అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం, మడుపల్లి




**చింతకాని, జూన్ 30(మహా):** పెట్టుబడుతారు వ్యవస్థలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామికులకు శ్రమకు తగిన ప్రతిఫలం చెల్లించకుండా శ్రామికుల శ్రమను దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలో చింతకాని మండల కేంద్రంలో స్థానిక రాయల వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడుతూ శ్రామికులు రోజుకి 24 గంటలు 9 గంటలకు కష్టపడి పని చేసిన గాని వారి శ్రమను దోచుకుంటున్నారు తప్ప వారికి ఇవ్వవలసిన బానిసలు కానీ వేతనాలు కానీ సరైన సమయంలో అందించకపోవడం వారితో వ్యతిరేకిస్తూ వారిని దోచుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి పాలన ఉన్నంతకాలం అన్యాయం చేస్తూనే ఉంటుందని అలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే పరిస్థితి త్వరలోనే వస్తుందన్నారు మరోపక్క తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా ఖజానాలో డబ్బు లేదని ప్రభుత్వం హాయంలో విచ్చలవిడిగా ఖర్చులు పెట్టి ప్రజలపై 7000 కోట్ల అప్పు చేసిందని కల్లబొలు కబుర్లు చెబుతుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎన్నికలకు ముందు 7 వేల కోట్ల అప్పు ఉన్న సంగతి కాంగ్రెస్ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు ఏ ప్రభుత్వం వచ్చినా పేద ప్రజలను మోసం చేయడమే తప్ప వారికి చేసేది ఏమీ లేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తే అర్థమవుతుంది అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో నిరుపేదలకు ఇల్లు రేషన్ కార్డులు పింఛన్లు గృహలక్ష్మి కింద విద్యుత్తు ఇలాంటివేవీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు కేవలం ఒక్కటంటే ఒక్కటే మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం అనే పథకాన్ని చేసి చూపించాలి తప్ప మిగతా పథకాలు ఏమి ప్రజలకు అందలేదన్నారు కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి రాచబంటి రాము, తోటకూరి వెంకట నరసయ్య, దేశపోయిన ఉపేందర్, షేక్ మౌలానా, సత్యం , కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తాం



**తిరుమలాయపాలెం,మహా:** నిరుపేదల కోసం వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తామని,చేగువేర భూపతి ఫౌండేషన్ ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా ఉంటుందని ఆ సంస్థ ఫౌండర్ జి. చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని సుబ్లేడు, పిండిప్రోలు, కొక్కిరేణి గ్రామాల నిరుపేదలకు ఆదివారం12 మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా. ఫౌండేషన్ చైర్మన్ జి చంద్ర శేఖర్ మాట్లాడుతు ప్రస్తుత పరిస్థితుల్లో ఎందరో నిరుపేదలు ఒకపూట భోజనం చేయలేని పరిస్థితిలో. ఉన్నారని. ఆకలితో అలమటించి చాలామంది చనిపోతున్నారని అలాంటి వారికి అండగా ఉండడం కోసమే. ఈ సి బి ఎఫ్ ఫౌండేషన్ స్థాపించడం జరిగింది అన్నారు. ఈ ఫౌండేషన్ 2019 లో మొదలై ఆనాటి నుంచి నేటి వరకు రెండు తెలుగు రాష్ట లో 680 నుండి 700 మందికి పైగా పేద వృదులకు. అనాథలకు. వితంతువూలకు. నిత్యవసర సరుకులు పంపిణీని చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ చావా వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్.ఎం జ్యోతి, మరియు కళాశాల ఉపాధ్యాయులు, మౌలాలి నారాయణ, పరుశు రాం, భద్రం లలిత, శ్రీలత, ఫౌండేషన్ బృందం, గంట భీమయ్య, సుధాకర్, కొమ్ము రమేష్, అజిత, హరితశ్రీ, రాధిక,మల్లయ్య, సందీప్,గంట రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
1-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపనలు

## రెండు కోట్ల 68 లక్షలతో పలు పనులు ప్రారంభం





**ములకలపల్లి, జూన్ 30, మహా:** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం ములకలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రెండు కోట్ల 68 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ములకలపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదే విధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లభించిన ఆర్థిక సహా యాన్ని అర్హులైన బాధితులకు అందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# అధికారులను ఘనంగా సత్కరించిన ఎస్పీ రోహిత్




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ఒక ఎస్సై,ఒక ఏఎస్సై మరియు ఒక హెడ్ కానిస్టేబుల్ ను సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా సత్కరించారు. 41 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై మొహమ్మద్ షఫీ, 36 సంవత్సరాలు తమ సేవలను అందించి భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్సై సత్యనారాయణ, మరియు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఈ రోజు పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ చిన్న వెంకటేశ్వర్లు సోమవారం పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఏవో మంజ్యా నాయక్ మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి



**నేలకొండపల్లి, జూన్ 30 మహా :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి విస్తృత ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కు శ్రీరామ రక్ష అన్నారు. పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు వార్డుల వారీగా ఏర్పాటు చేసిన కమిటీ ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ లను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, రేషన్కార్డులు ఇతరత్రా పథకాల పై ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, నాయకులు చిదుముల జాన్రెడ్డి, వాకా శ్రీనాథ్, రాంబాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, రంగయ్య, ఐతనబోయిన శ్రీనివాసరావు, మోర మల్లయ్య, కైలాపసు వెంకటేశ్వర్లు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ కళాశాలను, ఖమ్మం, వరంగల్ రహదారి ప్రక్కనే నిర్మించాలి



**తిరుమలాయపాలెం,మహా:** మండల కేంద్రంలో మంజూరు అయిన ఐటిఐ కళాశాలను సర్వే నెంబరు 254 లో ప్రభుత్వ భూముల్లో ఖమ్మం , వరంగల్ రహదారి ప్రక్కన నిర్మించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలో ఐటిఐ కళాశాల, గత సుదీర్ఘ పోరాటాల అనంతరం ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, మంజూరు చేయించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అఖిల పక్షం తరుపున మరియు మండల ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ ఐటిఐ కళాశాలను,ఖమ్మం టూ వరంగల్ హైవే రోడ్డు పక్కన కాకుండా తప్పుడు సమాచారం అందిస్తూ,ఊరికి దూరంగా కట్టాలని చెప్పుతున్న వారి మాటలను వినకుండా అట్టి ఆలోచనను విరమించుకొని,రోడ్డు ప్రక్కన కట్టడం వల్ల మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు, విద్యార్థుల కు,అందుబాటులో ఉండటానికి అవకాశం ఉందని మండల కేంద్రం కూడా అభివృద్ధి కావటానికి అవకాశం ఉంటుందన్నారు.అనంతరం ఎంపిడిఓ, తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను బిఎస్పి పాలేరు అసెంబ్లీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు,ఎన్నబోయిన రమేష్, కొమ్ము పూలే బి ఆర్.ఎస్ నాయకులు గంట కృష్ణ గుగ్గిల అశోక్, ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి బాబు,చింతి రాల రాంబాబు,వంగూరి మధు, సీ పీ ఐ మండల నాయకులు చీమ రామకృష్ణ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు కొమ్ము నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

# పదవి విరమణ పొందిన ఏలూరి ఆనందరావు

**తిరుమలాయపాలెం,మహా:** మండలంలోని పీ ఏ సి ఎస్ కార్యదర్శి పదవి విరమణ పొందుతున్న ఏలూరి ఆనందరావు కి ఆదివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావ. శివరామకృష్ణ శాలవతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పిండిప్రోలు సొసైటీల ద్వారా వారు రైతులకు అందించిన సేవలను గుర్తుచేసి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో పీ ఏ సీ ఎస్ చైర్మన్ , డి సీ సీ బి డైరక్టర్ చావా. వేణుగోపాలకృష్ణ , పీ ఏ సీ ఎస్ మాజీ చైర్మన్ పూసులూరి. పుల్లయ్య, కమ్మకోట. నాగేశ్వరావు, చామాకురి రాజు, చల్లా. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
1-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**ములకలపల్లి, మహా:** గతంలో పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజలకు ఒరిగింది శూన్యం అని, అన్ని వర్గాల వారికి తీవ్ర అన్యాయం చేశారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి మాదారంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి లో సీసీ రోడ్లు, జగన్నాథపురం, పాత గంగారంలో బీటీ రోడ్లు, సీతాయి గూడెంలో పంచాయతీ భవనం, కమలాపురం, చాపరాలపల్లి, రామచంద్రాపురం గ్రామాల్లో రూ. 2.80 కోట్లతో నిర్మించిన సీసీ, బీటీ రోడ్లను ప్రారంభించారు. చాపరాలపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో పదేళ్లు ఉన్న బీఆర్ఎస్ సర్కార్ హయాంలో చేసిందేమీ లేదని.. కుంగిన, కూలిన కాళేశ్వరం, దరిద్రమైన ధరణి మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనను ఓర్వలేక.. తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఈ తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో విద్యుత్ ఇంజనీర్లకు సోలార్ శిక్షణ



**ఖమ్మం సిటీ, మహా:** సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు టీజీ ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ ఇంజనీర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంబమైంది. పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన కింద ఏర్పాటు చేసిన ఈ శిక్షణలో రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన, నిర్వహణపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం ఖమ్మంలో ఈ కార్యక్రమాన్ని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ప్రారంభించారు. ఆయనతో పాటు డివిజనల్ ఇంజనీర్లు బాబురావు, రామారావు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు. నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నిపుణులు ఇంజనీర్లకు సాంకేతిక శిక్షణ ఇస్తున్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులకు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 30 (మహా):** సోమవారం సింగరేణి సంస్థ లో వివిధ ఏరియాలలో వివిధ హోదాలలో పని చేసి ప్రస్తుతం కార్పొరేట్ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్ల నందు జిఎం లుగా పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ పొందిన సంధర్భంగా జిఎం(ఫైనాన్స్) ఐ అండ్ ఏ జి.వెంకట రమణ, జిఎం(సోలార్) జి.ఎస్.జానకి రామ్, జిఎం(ఆర్ అండ్ డి) ఆర్.నారాయణ రావు, జిఎం(ఈ అండ్ ఎం) ఏపిహెచ్ఎంఈఎల్ జే.నాగరాజులను డైరక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ మరియు డైరక్టర్ కే.వెంకటేశ్వర్లు సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. సింగరేణి సంస్థ లో సుమారు 35 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో వివిధ గనులు మరియు డిపార్ట్మెంట్లలో పనిచేసి ప్రస్తుతం పర్సనల్ డిపార్ట్మెంట్ వెల్ఫేర్ వింగులో కమ్యూనికేషన్ ఆఫీసర్ గా పనిచేస్తూ సోమవారం పదవీ విరమణ చేసిన సీనియర్ పర్సనల్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు ని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మరియు వెల్ఫేర్, ఏఈపిఏటిబి సెల్, ఆర్సి, ఐఆర్ అండ్ పిఎం, ఈఈ సెల్, ఈఆర్పి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్ విభాగాల డిజిఎం(పర్సనల్) లు, డివై.పిఎం లు, సీనియర్ పిఓ లు మరియు ఇతర అధికారులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం పూల మాలలతో, శాలువాలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

# ఆత్మ హత్య చేసుకున్న ఎస్సై రాణా ప్రతాప్ భార్య



**ఖమ్మం క్రైమ్ మహా:** రఘునాథపాలెం మండలానికి చెందిన ప్రస్తుత జిఆర్పి ఖమ్మం ఎస్సై రాణా ప్రతాప్ భార్య రాజేశ్వరి ఆత్మ హత్య! వివాదస్పదం అయింది. తమ కూతురిని ఎస్సైతో సహా ఆయన కుటుంబ సభ్యులు కలిసి దాడి చేసి చంపారని మృతురాలి తల్లి తండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం జిల్లాకి చెందిన రాణా ప్రతాప్ ది ఉద్యోగం వచ్చినప్పటినుండి దురుసుగా వ్యవహరించి పలు మార్లు శాఖ పరమైన చర్యలు తీసుకొన్నారు. గత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ జిల్లాలో సస్పెండ్ అయి ఈమధ్య లూప్ లైన్ లో ఖమ్మం పట్టణ రైల్వే ఎస్.ఐగా బాధ్యత తీసుకున్నాడు. ఆయన ప్రజలతో, బంధువులతో, ఆయన భార్యతో కావాలి అని ఘర్షణకు దిగుతుంటాడని ప్రవర్తన స్థానికులు,మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. వృత్తి పరంగా కూడా వివాదస్పదుడిగా అతనికి పేరుంది!
గతంలో ఖమ్మం లో ట్రైని ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఒక వ్యాపారిని ఆయనతో పాటు ఆయన సోదరుడు అయిన మరో పోలీస్ ఎస్. ఐ ఆ వ్యక్తిపై గన్ను పెట్టి బెదిరించి , దాడి చేసినట్లు రాణా ప్రతాప్ పై ఆరోపణలున్నాయి..! మహబూబాబాద్ జిల్లా సీరోల్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తు నడి రోడ్డుపైన ఒక రైతు మీద దాడి చేసాడు. కొంత కాలం తరువాత కురవి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా వచ్చి స్టేషన్ గుండ్రతిమడుగులో ఒక ఇంజనీరింగ్ స్టూడెంట్పైన దాడి చేసాడు. రజాలిపేటలో ఒక దళితుడు హత్యను తారుమారు చేసి సహజ మరణంగా చిత్రికరించే పని చేయగా, సీనియర్ జర్నలిస్ట్ అట్టి హత్య ఉదాంతం బైట పెట్టినందుకు అక్రమ అరెస్టు చేసాడు. ఆ విషయమై ఉన్నతాధికారులకు బాధితుడు డి. వై. గిరి పిర్యాదు చేయగా ఎస్పీ కార్యాలయంకు అటాచ్ చేసి విచారణ చేసారు. తరువాత పెద్ద గూడూర్ మండల కేంద్రంలో ఎస్. ఐ గా పని చేస్తూ ఒక ప్రమాద వాహనాన్ని తారుమారు చేసిన ఆరోపణలపైన ఇన్సూరెన్స్ అధికారులు ఇచ్చిన పిర్యాదు మేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాంనాథ్ ఆర్ కేకన్ విచారణ జరిపి ఉన్నాతాధికారులకు నివేదిక పంపించిగా రాణా ప్రతాప్ ను ఇటీవల సస్పెండ్ చేసారు. నిత్యం దురుసు ప్రవర్తన వల్ల ప్రజలతో వ్యవహరించినట్లు , తన భార్యతో అలాగే ఉండి ఆ వివహిత మరణానికి కారణం అయినట్లు మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. ఆవేశంకు లోనైనా వారు వారి అందరికి దేహశుద్ధి చేశారు. అనుమానస్పద మరణంగా పోలీస్ కేసు నమోదు చేసి మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితులను మృతురాలి బంధువుల దాడి నుండి రక్షించి పోలీల అదుపులో ఉంచుకున్నారు.

# సిపిఐ పార్టీ 11వ మహాసభ

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం సిపిఐ 13వ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాబీర్ పాషా మాట్లాడుతూ... పేదల పక్షాన నిలిచే పార్టీ సిపిఐ పార్టీ అని కార్మికులు కర్షకుల సాధక బాధకులు సమస్యలలో ఎప్పుడూ ముందుంటావని అన్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ సిపిఐ నాయకులు సారయ్య ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జమలయ్య కొత్తగూడెం సిపిఐ నాయకులు కామ్రేడ్ నేరెళ్ల రమేష్ టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ అయిత శ్రీరాములు నాగార్జున శ్రీను భాస్కర్ బానోతు వీరన్న కిర్లపూడి సుందర్ పాల్ దేగల రమేష్ జోగా కృష్ణవేణి రాయల ఇందిర సోనీ తదితరులు పాల్గొన్నారు




# కూసుమంచిలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం




**కూసుమంచి, జూన్ 30, మహా:** చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వీరాస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ కారణాలు వలన పదవ తరగతి, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. జూలై 11వ తేది వరకు అడ్మిషన్? పొందవచ్చాన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకు నేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో కూసుమంచి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కూసుమంచి సెంటర్? కో ఆర్డినేటర్? టి. శోభన్? బాబు 9948597174 నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

## ఏఐకేఎంఎస్ మండల కార్యవర్గ సమావేశం

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి లో ఏఐకేఎంఎస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి తుపాకుల నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి, కోటేశ్వరరావు, అధ్యక్షులు మామిడాల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న పాల్గొన్నారు... ఈ సందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ... రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. రైతులకు సరిపడ విత్తనాలను ప్రభుత్వం అందించకపోవడం వలన 95 శాతం విత్తనాల కోసం రైతులు ప్రైవేటు కంపెనీల పైననే ఆధారపడాల్సి వస్తుంది. బెల్టు షాపుల్లాగా రైతులకు నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు.. వీటిపై సరియైన పర్యవేక్షణ లేకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.. ప్రభుత్వము, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని నకిలీ విత్తన దందాను అరికట్టాలని, పరివేక్షణ ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.. యూరియా కొరత తీవ్రంగా ఉందని.. ఇతర ఎరువుల కొరత కూడాఉంది.. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ పరిధిలో ఎరువులను



అందుబాటులో ఉంచాలని.. రైతు పనులకు ఆటంకం కలుగకుండా విత్తనాలు ఎరువులను నాణ్యమైన వాటిని యుద్ధ ప్రాతిపదికన అందజేయాలని కోరాడు... రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ రైతులకు సరిపడా పెట్టుబడులు ప్రభుత్వం నుండి అందకపోవటం వలన ప్రైవేట్ వ్యాపారులు అధిక వడ్డీలతో రైతులను దోపిడీ చేస్తున్నారు... దీనివలన రైతు పంటపై వ్యాపారుల ఆజిమాషి పెరుగుతుంది.. దీనిని నివారించాలి అంటే ప్రభుత్వమే పెట్టుబడులను సమకూర్చాలి.. వారి పంటకు గిట్టుబాటు ధరలను కల్పించాలి... కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే నూతన మార్కెట్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని.. వారు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో భూక్య అర్జ, ఎస్ కే ఉమర్, బట్టు ప్రసాద్, సువర్ణపాక నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు, భూక్య నర్సింగ్, కల్తీ సీతారాములు, బత్తిని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ విచ్చిన్నానికి పాలకుల కుట్ర

**కారేపల్లి, మహా:** బహుళార్ధక ప్రయోజనాలు కల్పిస్తున్న ఐసీడీఎస్ ను విచ్చిన్నానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సింగరేణి మండల నాయకురాలు ఎస్.కే. మహబూబి సంస్కరణ సభ సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసభలో కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐసీడీఎస్ లో శ్రమ దోపిడి జరుగుతుందని, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కరువైందన్నారు. అంగన్వాడీల హక్కులకై అంగన్వాడీలను ఐక్యపరచడంలో మహబూబీ కీలకపాత్ర పోషించిందన్నారు. క్రమశిక్షణతో అమలు చేయడంలోనూ సంఘాన్ని చీల్చి అంగన్వాడీల పోరాటాన్ని దెబ్బ కొట్టాలని కుట్రలను తిప్పి కొట్టటంలో మహబూబీ ప్రాత మరవలేనిదన్నారు. అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి అంగన్ వాడీ కార్యకర్తలకు తలలో నాలుకల వ్యవహరించిన ఎస్.కె మహబూబి జీవితం ధన్యమని కొనియాడారు. కేంద్రంలో అధికారం వెలక బెడుతున్న మోడీ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్




బిల్లులుగా అమలు చూస్తున్నదని వీటికి వ్యతిరేకంగా జులై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కనీస వేతనం సంక్షేమ బోర్డు వారి హక్కుల రక్షణకై పోరాడాలని, మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పకొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకుండా సమర్ధించే దోరణిలో ఉందన్నారు. వ్యతిరేకంగా కార్మికులను కూడగట్టి ముందుకు సాగాలని ఉదృతమైన పోరాటాలు నిర్వహించడమే మహబూబికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి రమ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, అంగన్వాడీ యూనియన్ కామేపల్లి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నాగమణి, దుగ్గి పాపారాణి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గీ కృష్ణ, అధ్యక్షులు వజ్జ రామారావు, సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్ఏ. నభి, కామేపల్లి మండల సిఐటియు నాయకుడు బాధావత్ శీను, రిటైర్డ్ సిడిపిఓ విజయలక్ష్మి, ఐద్వా సింగరేణి మండల కార్యదర్శి కె ఉమావతి, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు గండమల్ల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కురసం.సత్యనారాయణ, భూక్య లక్ష్మణ్, మెహబూబి భర్త ఎండి ఇస్మాయిల్, కుమారుడు దిశాదు పాషా, కుమార్తె అనిసా, రాణి, పద్మ ,జ్ఞానమ్మ, స్వరూప, భారతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు వర్క్ బుక్స్ పంపిణీ

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలోనే ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన వర్క్ బుక్స్‌ను సోమవారం పంపిణి చేశారు. ఎంఈవో దుగ్గిరాల జయరాజు చేతుల మీదిగా పుస్తకాలను పాఠశాలల ఉపాధ్యాయులకు అందచేశారు. వర్క్ పుస్తకాలతో పాటు, పాఠశాలల్లోని గ్రంథాలయాలలో అవసరమైన వస్తువులను పంపిణీ చేసినట్లు ఎంఈవో జయరాజు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కారేపల్లిలో కమలాదేవి ఆసుపత్రి ప్రారంభం

**కారేపల్లి, మహా :** కారేపల్లిలో సోమవారం నూతనంగా శ్రీ కమలాదేవి ఆసుపత్రి ప్రారంభించారు. డాక్టర్ రూపేష్‌కుమార్, ఎండీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆసుపత్రిని సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు చేతులమీదిగా ప్రారంబించగా, కన్సల్‌టెంట్ రూమ్‌ను విద్యాన్‌విద్యాసంస్థల అధినేత తాతా శ్రీనివాసరావు ప్రారంబించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కారేపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, విద్యా, వైద్యం విస్తరిస్తుందన్నారు. వైద్యపరంగా స్పెషలిస్టు సేవలు అందుబాటులోకి రావటం శుభపరిణామన్నారు. శ్రీ కమలాదేవి ఆసుపత్రిలో వైద్య సేవలను మండల ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సూర్యదేవర వెంకటేశ్వర్లు, బీ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగర శుభ్రతపై ప్రత్యేక దృష్టి

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగర శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా 07, 12, 39, 43 డివిజన్లలో ప్రత్యేక గ్యాంగ్ వర్క్ చేపట్టింది. ప్రతి డివిజన్‌కి 20 మంది వర్కర్లతో గ్యాంగ్‌ను ఏర్పాటు చేసి శుభ్రత పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కాలువల శుభ్రత, బుష్ కట్టింగ్, ఓపెన్ ప్లాట్ల క్లీనింగ్ పనులు మాన్యువల్‌గానే కాకుండా జెసిపి సహాయంతోనూ నిర్వహిస్తున్నారు. శుభ్రం చేసిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ శుభ్రత కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు. నగరంలో శుభ్రత ప్రమాణాలు మెరుగుపడేందుకు నిర్వహిస్తున్న ఈ చర్యలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి

**నేలకొండపల్లి జూన్ 30 మహా:** ఖమ్మం నుండి భద్రాచలం వెళ్తున్న డీలక్స్ బస్సులో ప్రయాణిస్తున్న సత్యనారాయణ మూర్తి(58) బస్సు వైరా సమీపంలో ఉండగా గుండేపోటుకు గురైనాడు.తోటి ప్రయాణికులు సిపిఆర్ చేసినా దక్కని ప్రాణం. మృతుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కూనవరం గ్రామస్తుడు ఉద్యోగం రీత్యా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం సొసైటీ సీఈవో పని చేస్తున్నాడు మృతుడు సత్యనారాయణ మూర్తి గా గుర్తింపు.మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమార్తెల వివాహం జరిగినది.. మృతుని విషయం తెలుసుకున్న గ్రామంలోని పలువురు పెద్దలు దిగ్ర్భాంతి గురైనారు.





## జర్పుల పరుశురాం పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**కూసుమంచి, జూన్ 30, మహా:** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోని ధర్మతండాకు చెందిన జర్పుల పరుశురాం సోమవారం మరణించడంతో విషయం తెలుసుకున్న కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పుల పరుశు రాం పార్తివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా రూ.10,000లను అందజేశారు. గతంలో పరుశురాం కూతురు ఆక్సిడెంట్ కు గురికావడం మనకు తెలిసిన విషయమే, ఆ పాపా యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి కూడా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ తండా గ్రామ నాయకులు, వడిత్య కుమార్, దారవత్ సురభి నాయక్, జర్పుల సురేష్, బాణోత్ రవి, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నాయకన్ గూడెంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్



**కూసుమంచి, జూన్ 30, మహా:** కూసుమంచి మండలం నాయికన్ గూడెం గ్రామంలో కంచర్ల సుదీర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిలపామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని అగ్రికల్చర్ , హార్టికల్చర్ అధికారులు సోమవారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ ఏడీఏ సరిత, పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి అపర్ణ, కూసుమంచి అగ్రికల్చర్ అధికారి రామడుగు వాణి, నాయకన్ గూడెం ఏఈవో సౌమ్య ప్రత్యేక పూజలు చేసి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటల సాగు వల్ల రైతులకు మంచి ఆదాయం వస్తుందన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, రైతులు ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జులై 5 న మధిరకు చంద్రకుమార్ రాక

**మధిర, మహా:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జులై 5వ తేదీన మధిరలో నిర్వహించనున్న న్యాయవాద అవగాహన తరగతులకు హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బి . చంద్రకుమార్ హాజరుకానున్నారని సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మధిరలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం న్యాయవ్యవస్థలో వచ్చిన మార్పులను న్యాయవాదులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. 2024జూలై 1వ తేదీ నుండి అమలవుతున్న నూతన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత – 2023, భారతీయ న్యాయ సంహిత – 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం – 2023 చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నారాయణ పాఠశాల విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరం లోని కవిరాజ్ నగర్ , వీధి నెంబర్ : 13 లో గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు . బాస్కెట్ బాల్ గేమ్ అండర్ 18 విభాగంలో కుంచె చరణ్ నాయుడు , అథ్లెటిక్స్ లో అండర్ 12 విభాగంలో ఇ. వరుణ్ లు ఎంపికయ్యారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏ.జి.యం యస్. రాంకీ ఎంపికైన విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యస్. అమలోధ్భవి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఎదుగుదలకే కాకుండా మానసిక వికాసానికి కూడా ఎంతో తోడ్పడతాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి కుమార్ , కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్ మాధవరావు , ఏవో నాగేశ్వరావు , పిఈటి చందుతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### పాలేరు నియోజకవర్గ సిపిఎం పార్టీ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్




**కూసుమంచి, జూన్ 30, మహా:** అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పాలేరు సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎడవల్లి పద్మా రెడ్డి భవన్ లో మండల కమిటీ సమావేశం బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..బేస్ మట్టం పూర్తి అయిన ఇండ్లకు మొదటి విడతగా లక్ష రూపాయలు వెంటనే ఇవ్వడంతో పాటు ఇసుకను కూడా ఉచితంగా ఇవ్వాలని అన్నారు.దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే కార్మిక కర్షక సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయి, మండల స్థాయి అన్ని వర్గాల కార్మికులు కర్షకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలలో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ప్రకటించిన తర్వాత ఇనుము, ఇసుక, సిమెంటు రేట్లు విపరీతంగా పెరిగాయని, ఇళ్ల నిర్మాణం కోసం ప్రకటించిన 5 లక్షల నిధులు సరిపోవని గత రేట్ల ప్రకారం ఇనుము సిమెంటును సప్లై చేయాలని , ఇసుక కూపన్లకు పరిమిత సమయం పెట్టడాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన ధాన్యంకు రైతుకు బోనస్ వెంటనే విడుదల చేయాలని , కౌలు రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంసన్మంతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ ( రాజు) కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, గన్య నాయక్, టి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకన్న, చీర్ల రాధాకృష్ణ, గోపే వెంకన్న, జివ్వాది శ్రీను ఉపేందర్ శేషయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు



**ఖమ్మం, మహా:** రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వైరా, కల్లూరు డివిజన్ పరిధిలోగుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్ చేయడం ప్రమాదానికి కారణమని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో డ్రంకన్ %డ% డ్రవ్ తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. పెద్ద వాహనాలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెనుక వైపు రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయినప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది కాబట్టి ముందస్తు రోడ్ల పై వాహనాలు అపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని చీటీల పేరుతో పలువురు చిట్ వ్యాపారులు బాధితులను మోసం చేస్తున్నారని అనేక ఫిర్యాదు వస్తున్నాయని దీనిపై దృష్టి పెట్టాలని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్)కుమారస్వామి, విజయాబాబు, ఏసీపీలు రమణమూర్తి,తిరుపతి రెడ్డి, రఘు,రవి, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

# కుల గణన కేంద్రానికి రాహుల్ బాటే!

## ఖమ్మం ఆడబిడ్డను జిల్లాలోనే చూసుకుంటా!

- కవితా పర్యటనల వెనుక డబ్బు ఎక్కడి నుండి వచ్చాయి
- మావోయిస్టులతో చర్చలు ఎందుకు లేవు
- బీఆర్ఎస్ విమర్శలు ప్రజాపాలనను భరించలేకే!
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ రేణుకా చౌదరి.



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా రాజకీయ వేడి మరింత పెరిగింది. రాష్ట్ర రాజకీయం నుంచి జాతీయ రాజకీయం వరకు పలు కీలక అంశాలపై రాష్ట్ర రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆమె ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై, బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కులగణన, బనకచర్ల ప్రాజెక్టు, కేంద్ర పార్లమెంట్ సమావేశాల అంశాల్లో కేంద్ర వైఫల్యాలను ఎండగట్టారు. తెలంగాణలో ఇటీవల నిర్వహించిన కులగణన ప్రక్రియ విజయవంతమవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇది రాహుల్ గాంధీ ముందుచూపుతో ప్రవేశపెట్టిన ఆలోచనకు దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. "తెలంగాణ ప్రయోగం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. కేంద్రం కూడా ఇప్పుడు కులగణన చేయనున్నట్లు ప్రకటించిందంటే, ఇది రాహుల్ ఆలోచనను ఆమోదించినట్లే," అని ఆమె అన్నారు. ఇది సామాజిక న్యాయం సాధనలో కాంగ్రెస్ పోరాటానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను ప్రశంసించిన రేణుకా, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన ఆగకుండా శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనను చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారనడంలో ఆశ్చర్యం లేదన్నారు. "అవార్లు, అవినీతితో ఆడిన నాయకత్వం ఇప్పుడు నిజమైన పాలనను భరించలేక విమర్శలకే పరిమితం అవుతోంది," అని ఆమె విమర్శించారు. ఖమ్మం జిల్లా తనకు ప్రాణసమానమని, ఖమ్మం ఆడబిడ్డను ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా నుంచి వెళ్ళనివ్వబోనని రేణుకా స్పష్టం చేశారు. "ఎన్ని తుంపర్లు వేసినా, ఎన్ని మంత్రులు ఉన్నా, నేను ఖమ్మం నేలకే చెందాను. నా సత్తా ఏంటో ప్రజలు త్వరలోనే చూస్తారు" అని సవాల్ విసిరారు. తన రాజకీయ ప్రస్థానం ఖమ్మంతోనే ముడిపడి ఉందని గుర్తు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలకు పోలీసులు కల్పిస్తున్న ఎస్కార్ట్ సదుపాయాన్ని వ్యంగ్యంగా విమర్శించారు. "ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన నేతలకు పోలీసు రక్షణ అవసరమా? వారికంత భయం ఎందుకు?" అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా, బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత పర్యటనలపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఆమె పర్యటనలకు ఖర్చవుతున్న నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయి? ఆమె వెనుక ఆర్థికంగా నిలిచింది ఎవరు?" అని ప్రశ్నించారు. ప్రజాసంపత్తిని వ్యక్తిగత ప్రచారానికి వాడే తతంగాన్ని ఆమె భగ్నంగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో పహల్గామ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వం చాపచందంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. "నాలుగురు ఉగ్రవాదులను ఇప్పటికీ పట్టుకోలేకపోవడం కేంద్ర ఇంటెలిజెన్స్ విఫలమైందన్న సంకేతం" అని తీవ్రంగా విమర్శించారు. అంతేకాక, పాకిస్తాన్‌తో సీజ్ ఫైర్ చేసి చర్చలు జరిపిన కేంద్రం, దేశంలో మావోయిస్టులతో మాత్రం చర్చలకు ఎందుకు సిద్ధం కావడం లేదని ప్రశ్నించారు. దేశంలో పరిష్కారానికి సిద్ధంగా ఉన్న తరిగిన విప్లవ శక్తులతో సంభాషణ జరపడం ఎందుకు అసాధ్యం అవుతోంది అన్నదే ఆమె ప్రశ్న. పక్క దేశాలతో భారతదేశానికి పెరుగుతున్న ఉద్రిక్తతలను కూడా ఆమె ప్రస్తావించారు. నేపాల్, చైనా వంటి దేశాలతో మన పొరుగు సంబంధాలు శత్రుత్వంగా మారుతున్నా కేంద్రం వాటిని అరికట్టడంలో విఫలమవుతోందని అన్నారు. "బయటి శత్రువుల కంటే లోపల కుయుక్తులే దేశానికి పెద్ద ప్రమాదం," అంటూ ఆమె హెచ్చరించారు. పార్లమెంటు సమావేశాలపై ఆమె తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. "కేంద్ర వైఫల్యాలను కాంగ్రెస్ ఎండగడుతుందనే భయంతోనే పార్లమెంటు సమావేశాలు నిర్వహించడం లేదు. ప్రజాప్రతినిధుల గొంతును మూసే కుట్ర ఇది," అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఈ తీరును తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. తెలంగాణకు నీటి న్యాయం చేయాల్సిన కేంద్రం బనకచర్ల ప్రాజెక్టును ఓ కుట్రలా అభివృద్ధి చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. "ఈ ప్రాజెక్టు నిర్మాణం కేంద్ర కుట్రకు నిదర్శనం. తెలంగాణ వాటాకు అన్యాయం జరిగితే ఊరుకోము," అని తీవ్రంగా హెచ్చరించారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల నమ్మకం పెరుగుతుందని, పాలనలో మార్పు అనివార్యమని పేర్కొన్నారు. "ఇదే కాలం. ఇది ప్రజల తీర్పు సృష్టించే కాలం," అంటూ రేణుకా చౌదరి ఈ ప్రచారంలో బలమైన రాజకీయ సంకేతాలు పంపించారు.





## ధర్మతండాలో అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య

**కూసుమంచి, మహా:** గత రెండేళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో కుమారుడు చనిపోయారు.. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూతురు కోమాలో ఉంది.. ఆమె వైద్యం కోసం రూ.30 లక్షలు ఖర్చు చేసిన ఫలితం లేదు.. ఇంకా కూతురు కోమాలోనే ఉంది.. అప్పుల భారం అధికమైంది.. దీంతో ఒక వైపు కుటుంబ పరిస్థితి.. మరో వైపు అప్పుల భారంతో మనస్థాపానికి గురైన తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఆ గ్రామాన్నే కాదు మండలాన్నే విషాదంలోకి నెట్టేసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలం ధర్మతండా గ్రామానికి చెందిన జర్పుల పరుశురామ్(45)కు కుమారుడు, కుమార్తే ఉన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కూసుమంచి మండలం జీళ్ళ చెరువు సమీపంలో బైపాస్ రోడ్డు పై జరిగిన యాక్సిడెంట్ లో కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా కూతురు కి బలమైన గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోద హాస్పిటల్ కి తరలించారు. ప్రాణ అపాయం నుండి బయటపడినా కూతురు కోమాల్లో ఉండిపోయింది. ఆమె వైద్యం కోసం సుమారు రూ.30లక్షలు ఖర్చు చేశారు. అయినప్పటికి బ్రెయిన్ స్పందించక ఇప్పటికీ ఫిజియోథెరపీ చేస్తూ మెడిసిన్ వాడుతున్నారు. తనకి సుమారు నెలకు రూ.50,000 ఖర్చు అవుతున్నాయి. దాతలు అందించిన సుమారు ఆర్థిక సహాయంతో పాటు మరో 14 లక్షలు తను తెలిసిన వారి దగ్గర అప్పుచేసి కూతురిని బ్రతికించుకోవాలి అనే తపనపడ్డాడు. ఇంకా నెలవారీ ఖర్చులు అవుతుండగా అప్పు కోసం చాలా చోట్ల అడిగి ఎక్కడ అప్పు దొరకని పరిస్థితుల్లో మనస్థాపానికి గురైనా పరుశురామ్ సోమవారం రాత్రి తను వ్యవసాయం సాగు చేసే బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన చూసి మండల ప్రజలు కన్నీటిపర్యంతమయ్యారు. సుమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గోదావరి జలాలు వైరా రిజర్వాయర్‌కు తరలింపు



**వైరా, మహా:** సీతారామ ప్రాజెక్టు వైరా రిజర్వాయర్ అనుసంధానం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేసిన రాజీవ్ లింక్ కెనాల్ ఏన్కూరు దిగువ భాగంలో నాగార్జున్ సాగర్ ఎడమ కాలువ కలపడం వల్ల 14 కిలోమీటర్ల దూరంలో ఎర్రబోడు తండా వద్ద ఉన్న ప్రస్తుత సాగర్ ఎస్కేప్ ఛానల్ వరకు బ్యాక్ వాటర్ తో గోదావరి జలాలు తరలింపు అత్యంత ప్రమాదకరం అవుతుంది అని, నాగార్జున సాగర్ ఎడమ కాలువ గట్టు రెండు వైపుల బలహీనం గా ఉన్నాయి అని అందుకే ఏన్కూరు మండలం టిఎల్ పేట వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ పై ఎస్కేప్ ఛానల్ నిర్మాణం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం గన్నవరం లో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ అనుసంధానం పేరుతో రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం చేసిన ప్రభుత్వం గత రబీ సీజన్లో గోదావరి జలాలు తరలింపు వైరా రిజర్వాయర్ కి చేయలేదు అన్నారు, ఈ సీజన్లో గోదావరి జలాలు అందించాలి అని కోరారు. కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని కోరారు, పెండింగ్ లో ఉన్న రైతులకు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైరా సోసైటి వైస్ చైర్మన్ కొణితన కోటేశ్వరరావు మాజీ నీటి సంఘం అధ్యక్షులు వనమా చిన్న సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,శీలం వెంకటరెడ్డి వెంపటి రాజా, తోటకూర బాబురావు, సామినేని వెంకటేశ్వరరావు,నర్వనేని సత్యనారాయణ , మజీద్ బి, బాణాల కృష్ణమాచారి, వెంపటి సత్యం,చిత్తారు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం దేవస్థానంలో నలుగురు ఉద్యోగులకు ఘన సన్మానం

**భద్రాచలం, మహా:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విధులు నిర్వర్తించిన అటెండర్ ప్రసాద్, స్వీపర్లు కళావతి, భద్రమ్మ, జానకమ్మ సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రాములవారికి అర్చన నిర్వహించిన తర్వాత, చిత్రకూట మండపంలో శాలువాలు కప్పి జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. రాముని సేవలో సుదీర్ఘకాలం పనిచేసిన అవకాశం దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని ఏఈఓలు శ్రావణకుమార్, భవానిరామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం బ్లడ్ బ్యాంకుల్లో రక్త దోపిడీ భయం

**ఖమ్మం, మహా:** మనిషికి అత్యవసర సమయాల్లో ప్రాణాన్ని నిలబెట్టే పవిత్రమైన కార్యంగా భావించబడే రక్తదానం ఇప్పుడు కొందరి చేతిలో అతి హేయంగా వ్యాపారంగా మారిపోయింది. “రక్తం ఒకరి ప్రాణాన్ని కాపాడే గొప్ప ఆయుధం” అనే భావనను తుంచిపారేస్తూ... ఖమ్మం జిల్లాలోని కొంతమంది రక్త వ్యాపారులు బ్లడ్ బ్యాంకుల పేరుతో ప్రజల ప్రాణాలను విలువలేని వస్తువులుగా మార్చేస్తున్నారు. డబ్బు రాకుంటే ప్లేట్లెట్స్ ఇవ్వమంటారా? అత్యవసర సమయంలో రక్తం కావాలంటే ‘నివేదికలు ఇవ్వండి, డోనర్లను పంపండి’ అంటూ సమాధానం చెబుతున్నారని ప్రజల వాపోసం. నెహ్రూనగర్‌లో విదురా వాలంటరీ బ్లడ్ బ్యాంక్‌లో వెలుగుచూసిన ఘటన ఈ కల్లోలానికి తార్కాణం. ఎలాగైనా డబ్బు సంపాదించాలన్న దురాసతో, మానవతను, నైతికతను తాకట్టు పెట్టే విధంగా రక్తాన్ని నిల్వ పెట్టి దాని పై వ్యాపారం చేయడమేంటని నిత్యం ప్రాణాలతో పోరాడుతున్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఈ ఘటన ఖమ్మం జిల్లాలో బ్లడ్ బ్యాంకులపై సమగ్ర దర్యాప్తునకు నాంది కావాలని, సంబంధిత అధికారులకూ,



ప్రభుత్వానికీ ప్రజల డిమాండ్ పెరుగుతోంది. ఖమ్మం నగరంలో బ్లడ్ బ్యాంకుల పేరుతో జరుగుతున్న అక్రమ రక్తదోపిడీ పట్ల నగర ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం ఉధృతమవుతోంది. నెహ్రూనగర్ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదురా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ లో ఏకంగా రెండు వేల బ్లడ్ శాంపిల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ నిల్వ ఉన్నట్లు వైద్యాధికారుల తనిఖీలో వెల్లడైంది. అత్యవసరంగా రక్తం కావాలంటే ప్రజలు తిరుగుతుండగా, వీరే బహుశా డబ్బు లేకపోతే అందించకపోతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమాచారం మేరకు స్పందించిన ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయి బృందం సోమవారం ఉదయం బ్లడ్ బ్యాంక్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచిన రక్త బ్యాగులను సీజ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోపణలు వస్తున్నాయి. రక్తం అవసరమైనప్పుడు ప్రజలు మిత్రులను, బంధువులను, డోనర్ నెట్‌వర్క్‌లను, సోషల్ మీడియాను ఆశ్రయించి తహతహలాడుతుంటే... బ్లడ్ బ్యాంకుల్లో మాత్రం అవసరమైన గ్రూపుల రక్తం నిల్వ ఉన్నా సరే డబ్బు లేకపోతే ఇవ్వరన్న తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని పట్టుకుని కొంతమంది రక్త విక్రేతలు బ్లడ్ బ్యాంకులను అక్రమ వ్యాపార కేంద్రాలుగా మలచేసుకున్నారు. ఒకవైపు ప్రభుత్వాలు రక్తదానం ప్రాముఖ్యతపై ప్రచారాలు నిర్వహిస్తుండగా, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నామని చెప్పుకుంటూ... వాస్తవానికి మాత్రం ఈ రక్తాన్ని నిల్వ చేసి విలువ పెరిగినప్పుడు గరిష్ట ధరకు విక్రయిస్తున్న దుస్థితి కల్లోలం రేపుతోంది. ఈ దుర్వినియోగ వ్యవస్థపై స్పందించిన ప్రజలు, సేవా సంస్థలు, యువత సంఘాలు స్వచ్ఛంద రక్తదానం లో తమ విశ్వాసాన్ని కోల్పోతున్నారని తెలియజేస్తున్నారు. ఒకవేళ డబ్బు ఉంటేనే ప్రాణం కాపాడతారా? అని గంభీరంగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు బ్లడ్ బ్యాంకులపై ప్రజల్లో ఉన్న విశ్వాసం తెగిపోకుండా ఉండాలంటే, ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. రక్తం ఒకరి ప్రాణాన్ని కాపాడే పవిత్రమైన దానం ు దాన్ని వ్యాపారంగా మార్చిన వారిపై చర్యలు తీసుకొని, మానవతను కాపాడే వైద్య వ్యవస్థను తిరిగి నమ్మదగినదిగా చేయాల్సిన బాధ్యత అధికారులదే.

# రైతులకు వరంలా వారి వెదజల్లు పద్ధతి

**కొణిజర్ల,మహా:** మ్మం జిల్లా మధ్యంలో వున్న దిద్దపూడి గ్రామంలో రైతులు నూతన సాగు సాంకేతికత వైపు అడుగులు వేస్తున్నారు. దాదాపు 90 ఎకరాల్లో ‘వెదజల్లు పద్ధతి’ ద్వారా వరి నాట్లు వేయడం విజయవంతమైంది. కూలీల కొరత, వ్యయభారం వంటి సమస్యల మధ్య ఈ విధానం రైతులకు ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. ఈ కాలంలో వరి సాగుకు అవసరమైన కూలీలను అందుకోవడం రైతులకు అసాధ్యమవుతోంది. ఒక ఎకరాకు సాధారణ నాటు పద్ధతిలో కనీసం ఎనిమిది మంది కూలీలు అవసరం. పైగా కూలీల జీతాలు పెరిగిపోతుండటంతో వ్యవసాయ వ్యయభారం అధికమవుతోంది. అలాంటి సమయంలో, ఒక్క రైతే రోజుకు 4-5 ఎకరాలకు వెదజల్లు పద్ధతిలో వరి నాట్లు వేయగలగడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాధారణ నాటు పద్ధతిలో ఒక ఎకరాకు సుమారు 25 కిలోల వరి విత్తనాలు అవసరం. కానీ వెదజల్లు పద్ధతిలో కేవలం 10-12 కిలోల విత్తనాలతో సరిపోతుంది. విత్తనాల శుద్ధికి కార్బండిజామ్ వాడటం వల్ల పీడకీటుల నివారణ జరుగుతుంది.



24 గంటలు విత్తనాలను నానబెట్టి, మరో 12 గంటలు గొనె బస్తాల్లో మూసి ఉంచడం ద్వారా ఆరోగ్యవంతమైన నారు సిద్ధమవుతుంది. ముదురు నారు వల్ల వచ్చే తక్కువ పిలకలు దిగుబడిని దెబ్బతీయవచ్చు. కానీ వెదజల్లు పద్ధతిలో తక్కువ రోజుల్లో మంచి పిలకలు రావటమే కాక, వరి కత్తెర 15 రోజుల ముందే సిద్ధమవుతుంది. దీనివల్ల చీడపీడల ముప్పు కూడా తగ్గుతుంది. సామాన్యంగా ఈ పద్ధతిలో దిగుబడి 2-3 బస్తాలు ఎక్కువగా లభిస్తుంది. ఈరోజు దిద్దపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏఓ దొడ్డిగార్ల బాలాజీ, ఏఈఓ హర్ష వర్ధన్ పాల్గొనగా, రైతు చేరుకుమల్లి బాబు తన పొలంలో వెదజల్లు పద్ధతిని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక రైతులు పాల్గొన్నారు. గ్రామం మొత్తంలో ఇప్పటికే 90 ఎకరాల్లో వెదజల్లు పద్ధతిని రైతులు అనుసరించడం విశేషం. వెదజల్లు పద్ధతిలో లాభదాయకత, శ్రమ పొదుపు, దిగుబడి మెరుగుదల వంటి అంశాల్ని దృష్టిలో పెట్టుకుని, ఇది భవిష్యత్తులో సాధారణ నాటు పద్ధతికి సరైన ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చెందే అవకాశముంది. వ్యవసాయ శాఖ కూడా ఈ మార్గాన్ని విశేషంగా ప్రోత్సహిస్తోంది.













# విలేకరులు బాధ్యతగా ఉండాలి

## మహా విలేకరుల సమావేశంలో ఏఎన్ఎన్ ఛానల్ సీఈవో కంది రామచంద్రారెడ్డి

### మహా యాప్, జర్నలిజం స్కూల్ త్వరలో ప్రారంభం

**ఖమ్మం, మహా:** మహా పత్రిక, ఏఎన్ఎన్ ఛానల్ సంయుక్తంగా ఖమ్మంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మహా పత్రిక, ఏఎన్ఎన్ ఛానల్ సీఈవో కంది రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరో అతిథిగా గడ్డం కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, పత్రికా రంగంలో ఉన్న అవకాశాలు, బాధ్యతల గురించి వివరించారు. త్వరలోనే మహా పత్రిక యాప్‌ను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో జర్నలిజం శిక్షణా సంస్థను కూడా ప్రారంభించనున్నట్లు చెప్పారు. విలేకరులు ఏ విధంగా నిష్పక్షపాతంగా, ప్రజల పక్షాన నిలబడుతూ వార్తలు అందించాలో తెలియజేశారు. విలేకరులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ, తమ సందేహాలను నివృత్తి చేశారు. సమావేశ అనంతరం ఖమ్మం జిల్లాకు చెందిన విలేకరులు రామచంద్ర రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహా పత్రిక జిల్లా బ్యూరో చీఫ్ గడల నరసింహారావు, ఏఎన్ఎన్ ఛానల్ జిల్లా ప్రతినిధి ఎం.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు











